# నేడు శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

**కొడంగల్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

శ్రీ కేశవ స్వామి మందిరం కొడంగల్ నందు శనివారంరోజు శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించడం జరుగుతెందని కార్య నిర్వాహకులు శ్రీ ఉమిద్‌వార్ నర్సింహులు మాణిక్యమ్మ ట్రస్ట కొడంగల్,శ్రీ కేశవస్వామి మహిళా భజన మండలి,శ్రీ గురురాజ సేవాసమితి వారు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ధర్మాన్ని రక్షించి భక్తులను కాపాడుటకు అవతారమెత్తిన శ్రీ మహావిష్ణువు యొక్క 8వ అవతారం అయిన శ్రీ కృష్ణావతార జన్మదినోత్సవం ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా అందరి సహాయసహకారంలతో బ్రాహ్మణ వీధిలో గల శ్రీ కేశవ స్వామి ఆలయంలో శ్రావణ బ॥అష్టమి నుండి దశమి వరకు అనగా శనివారం నుండి సోమవారం వరకు మూడు రోజుల పాటుగా జరుపుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమానికి ప్రజలు,భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని తెలిపారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

# వర్షాలు, గణేశ్ నిమజ్జన ఏర్పాట్లపై అధికారుల సమీక్ష

**ఘట్‌కేసర్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ పురపాలక సంఘం కార్యాలయంలో వర్షాలపై అధికారులు సమీక్షా సమావేశం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ పంజాల రాజేశ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వర్షాలు, వరదలు, రానున్న వినాయక నిమజ్జనం ఏర్పాట్లపై ఆయాశాఖల అధికారులు సమీక్ష జరిపారు. వర్షాల కారణంగా ఎదురయ్యే పరిస్థితులు, ఈనెలాఖరు నుంచి ప్రారంభమయ్యే వినాయక నిమజ్జనానికి ఎదులాబాద్ లక్ష్మీనారాయణ చెరువు వద్ద చేపట్టవలసిన కార్యాచరణపై చర్చించారు. కమిషనర్ రాజేశ్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఇబ్బందులు కల్గకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈసమావేశంలో ఇన్‌స్పెక్టర్ ఎం.బాలస్వామి, ఎస్‌ఐ ఎ.శేఖర్, ట్రాఫిక్ ఎస్‌ఐ.మన్నె విజయకృష్ణమూర్తి, పోచారం మున్సిపల్ డిఈఈ ఎ.మహిపాల్, మేనేజర్ టి.అశోక్, ఇరిగేషన్ ఏఈ పరమేశ్, ఆర్అండ్ బి ఏఈ బి.సింధుప్రియ, మత్స్య శాఖ జిల్లా అధికారి ఎ.సుకీర్తి, ఘట్‌కేసర్ మున్సిపల్ మేనేజర్ సతీష్, రెవెన్యూ అధికారి జి.ప్రవీణ్, విద్యుత్ ఇంచార్జ్ ఏఈ ఎం.ప్రసన్నాంజనేయులు, ఘట్‌కేసర్ మున్సిపల్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, పర్యావరణ ఇంజనీర్, రాజేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో జిల్లా అభివృద్ధి

**-అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు**
**-రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు**
**-మేడ్చల్ కలెక్టరేట్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు,పాల్గొన్న ఎంపి ఈటల రాజేందర్, కలెక్టర్ మనుచౌదరి, డిసిపి కోటిరెడ్డి,అదనపు కలెక్టర్లు,తదితరుల దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 15, ప్రభాతవార్త**

జిల్లాను అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందజస్తుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు పేర్కొన్నారు. శుక్రవారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కలెక్టరేట్ ప్రాంగణంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆ తరువాత పోలీసుల నుంచి గౌరవవందనాన్ని ఆయన స్వీకరించారు. దీనిలో ఆయనతో పాటు మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్, జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి, డిసిపి కోటిరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు వారి జీవితాలను పణంగా పెట్టారని, వారి కుటుంబాలకు కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, ప్రభుత్వం ప్రజాపాలన అందిస్తూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమం, అభివృద్ధి పథకాలను అందిస్తుందన్నారు. విద్యా, వైద్యంకు ప్రాధాన్యత ఇస్తుందని, గృహజ్యోతి, రేషన్‌కార్డుల పంపిణీతో పాటు పేదలకు సన్నబియ్యంను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద 1553 ఇండ్లు మంజూరు కాగ వీటిలో 825ఇండ్ల నిర్మాణ పనులు మొదలుపెట్టినట్లు తెలిపారు. యూనిట్‌కు 5లక్షల రూపాయలను దశలవారీగ లబ్ధిదారుల ఖాతాలో జమచేయటం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు 446మంది లబ్ధిదారులకు గ్రీన్ చానెల్ ద్వారా 5కోట్ల 86లక్షల రూపాయలు విడుదల చేసినట్లు తెలిపారు. రెండు పడకల గదుల పథకం కింద 39వేల 593ఇండ్లకు 30వేల 68ఇండ్ల నిర్మాణం పూర్తి కాగా 29వేల98ఇండ్లు లబ్ధిదారులకు కేటాయించినట్లు తెలిపారు. ప్రభుత్వ, జిల్లా పరిషత్,మండల పరిషత్ పాఠశాలలతో పాటు గురుకుల పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించటం జరుగుతుందన్నారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్, వర్క్‌బుక్‌లను అందజేయటం జరిగిందన్నారు. ఈ విద్యాసంవత్సరంలో 20వేల545మంది పిల్లలను బడులలో చేర్పించటం జరిగిందని కేశవరావు అన్నారు. అర్హులైన రైతులకు రైతుభరోసా, రుణమాఫీ, రైతుభీమా కూడ అందించటం జరిగిందన్నారు. జిల్లాలో 3వేల544స్వయం సహాయక సంఘాలు ఉండి 39వేల 147మంది మహిళలు ఆ సంఘాలను విజయవంతం నడుపుతున్నారని, బ్యాంకు లింకేజీల ద్వారా జిల్లాలో 60కోట్ల రుణాలు పంపిణీ చేయటం జరిగిందన్నారు. స్థానిక సంస్థలలో విద్యా, ఉద్యోగాలలో బిసిలకు 42శాతం రిజర్వేషన్లను కల్పించే బిల్లును ఈ ఏడాది మార్చి 17న శాసనసభలో ఆమోదించినట్లు, సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా రాష్ట్రంలోని ఎస్సీల్లో ఉన్న 59ఉపకులాలను మూడు గ్రూపులుగా విభజించి గ్రూపు 1లో 15, గ్రూపు2లో 18, గ్రూపు 3లో 26కులాలను చేర్చటం జరిగిందన్నారు. జిల్లాను అన్ని రంగాలలో రాణించి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలపటానికి అందరి కృషి అవసరమని, సహకారాలు ఉండాలని ఆశిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు అన్నారు. ఆ తరువాత స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానించారు. అదే విధంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.వివిధ శాఖల ఉద్యోగులకు ప్రశంసపత్రాలను అందజేశారు. వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. గత ఏడాది పదవతరగతి విద్యార్థులు ప్రతిభ చాటిన వారికి ప్రశంసపత్రాలు, నగదు రూ.10 వేల చొప్పున నలుగురికి జిల్లా కలెక్టర్ మనుచౌదరి అందజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు డిఆర్‌ఓ హరిప్రియ, కలెక్టరేట్ ఎఒ రాం మోహన్,డిఇఒ విజయకుమారి, డిఆర్‌డిఒ పిడి కాంతమ్మ, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ ఉమాగౌరి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పలువురు ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు

**-త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన సలహాదారు వేం నరేందర్ రెడ్డి**
**-ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు**





జెండాకు వందనం చేస్తున్న వేం నరేందర్‌రెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :**

రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కొంగరకలాన్ లో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. పండుగ వాతావరణంలో పంద్రాగస్టు కార్యక్రమాలు కొనసాగాయి. జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. గౌరవ ముఖ్యమంత్రి సలహాదారు (ప్రజావ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన గౌరవ ముఖ్యమంత్రి సలహాదారు (ప్రజావ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డి పుర ప్రముఖులను, అధికార అనధికారులను కలిసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. గ్రామాణాభివృద్ధి, అటవీ శాఖ, హౌసింగ్, సంక్షేమ శాఖలు, సివిల్ సప్లయ్, వైద్యఆరోగ్య శాఖ, విద్యాశాఖ, అగ్నిమాపక, ఐసిడిసి శాఖలకు సంబంధించి శకటాలు తిలకించిన అనంతరం పరిశ్రమలు, గ్రామాణాభివృద్ధి, వ్యవసాయం, ఉద్యానవన, పౌర సరఫరాలు, విద్యుత్ శాఖలకు సంబంధించి ఏర్పాటు చేసిన స్టాల్స్ ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన అనంతరం తిలకించారు. ఉత్తమ సేవలు అందించిన జిల్లా పౌర సంబంధాల అధికారి పి.సి.వెంకటేశం, కార్యాలయ సిబ్బంది అబ్దుల్ అజీజ్ (టైపిస్ట్), లియాకత్ అలీ (ఆఫీసు సబార్డినేట్), ఇతర జిల్లా అధికారులకు, ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. పదవ తరగతి, ఇంటర్ లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు.పంద్రాగస్టు వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశ భక్తిని నింపుకుని జాతీయ స్ఫూర్తి పెంపొందేలా ఆకట్టుకునే రీతిలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆహుతుల మన్ననలు అందుకున్నారు. కె.జి.బి.వి. స్కూల్ ఆమన్ గల్, మోడల్ స్కూల్ మహేశ్వరం, ఎ.వి.న్ ఇంటర్నేషనల్ స్కూల్, హయాత్ నగర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తుక్కుగూడ, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నాదర్ గుల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇబ్రహీంపట్నం విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా చిన్నారులను ముఖ్య అతిధితో పాటు అతిథులు, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్సీ ఏ.వి.ఎన్ రెడ్డి, శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్, టీయూఎఫ్ఐడిసి ఛైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి, జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, మహేశ్వరం డిసిపి సునీతా రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి సంగీత, కలెక్టరేట్ ఏ.ఓ. సునీల్, ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు

# ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలి

**-స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**




స్పీకర్, ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ధారాసింగ్ దంపతులు

**పెద్దేముల్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు దైవ చింతన అలవర్చుకోవాలని తెలంగాణ అసెంబ్లి స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. పీసీసీ ప్రధానకార్యదర్శి, మాజీ జడ్‌పిటిసి ధారాసింగ్ దంపతుల అధ్వర్యంలో పెద్దేముల్ తాండాలో శుక్రవారం నిర్వహించిన శ్రీ వీరాంజనేయస్వామి విగ్రహప్రతిష్టాపన, ధ్వజస్థంబ ప్రతిష్టాపన మహోత్సవ పూజ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్‌రెడ్డితో కలిసి స్పీకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగాస్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ ప్రతిఒక్కరు భక్తి భావన కలిగియుండాలని అన్నారు. పుట్టిన ఊరులో ఏదో చేయాలనే తపనతో ధారాసింగ్ శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం నిర్మించడం అభినందనీయమని అన్నారు. ఆలయాలు నిర్మించడం చాల కష్టతరమని, కష్టతరమైన పనిని ధారాసింగ్ ఇష్టంతో చేసి ధన్యులైనారని అన్నారు. ప్రతి ఒక్కరిలో ఇదే పట్టుదల ఉంటే సాధించలేనిదంటు ఏదిలేదని అన్నారు. ఇష్టంతో భగవంతున్ని కొలిస్తే కష్టాలు దూరమవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి మార్కెట్ కమిటి చైర్మెన్ జి,అంజయ్య, వైస్‌చైర్మెన్ నారాయన్‌రెడ్డి, మాజీ డిఎల్‌డిఏ చైర్మెన్ పి.నారాయన్‌రెడ్డి, జిల్లా నాయకులు డా.సంపత్‌కుమార్, సుధాకర్‌రెడ్డి, శోభారాణి, కొమ్ము గోపాల్‌రెడ్డి, ఎల్లారెడ్డి, మండల నాయకులు కొండపురం గోపాల్, పెండ్యాల ప్రవీన్‌కుమార్‌గుప్తా, జితేందర్‌రెడ్డి, ఇందూరు ప్రకాష్, ఉప్పరి మల్లేశం, డివై నర్సిములు, విద్యాసాగర్, కోహీర్ రవి, కందనెల్లి కిరన్, నాగులపల్లి శేఖర్, హన్మంతు, గోపాలక్రిష్ణ యువనాయకులు రుద్రారం మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బంజారాల తీజ్ పండుగ

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**



తీజ్ పండగలో పాల్గొన్న సుమన్, రెడ్డియా, రూప్‌సింగ్

బంజారాల సంస్కృతి, సాంప్రదాయాలకు తీజ్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని పోచారం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నానావత్ రెడ్డియా నాయక్ అన్నారు. పోచారం మున్సిపల్ నారపల్లి సప్తగిరి కాలనీలో శుక్రవారం బంజారాల తీజ్ పండుగ ఘనంగా జరిగింది. శ్రావణమాసంలో ప్రతియేటా గిరిజనులు తీజ్ పండుగను నిర్వహించడం అనవాయితీగా వస్తుంది. బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాలాల్ మహారాజ్ ఫ్లెక్సీకి నాయకులు పూజలు చేశారు. నానబెట్టిన గోధుమలను మట్టి కలిపిన బుట్లలలో చల్లగా వచ్చిన మొలకలను తెచ్చి సమర్పించడం తీజ్‌గా జరుపుకుంటారు. బంజారా మహిళలు, యువతుల ఆటపాటలు, నృత్యాలు మధ్య తీజ్ ఉత్సాహంగా జరిగింది. విచ్చేసిన నాయకులను సన్మానించారు. ఈకార్యక్రమంలో జిహెచ్ఎంసీ మాజీ కార్పొరేటర్ సుమన్‌నాయక్, ఘణాపూర్ మాజీ సర్పంచ్ నానావత్ రూప్‌సింగ్‌నాయక్, కాలనీ అధ్యక్షులు భీమానాయక్, నాయకులు సుర్వి శ్రీనివాస్‌గౌడ్, అబ్బవతి నర్సింహ్మా పాల్గొన్నారు.

# తలకిందులుగా జాతీయ పతాకం

**- పెన్షనర్ భవనం వద్ద జెండా ఆవిష్కరణలో అపశృతి**
**- ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు, ప్రముఖుల సాక్షిగా...**
**- వెంటనే చూసి సరి చేయించిన నాయకులు**

**షాద్‌నగర్ రూరల్, ఆగస్టు 15,ప్రభాతవార్త :**

అనుభవం ఎక్కువే... ఆత్రుత ఎక్కువే వారికి... తమ జీవితంలో ఎందరో మహనీయుల చరిత్ర చెప్పిన వారు నేడు మువ్వన్నెల జెండాను తలకిందులుగా ఎగరేసారు... మరెందరికో మార్గం చూపిన వారు నేడు దారి తప్పారు. వారి మనసులో జ్వలించిన దేశభక్తి వారి చేతుల్లో తలకిందులైన జెండాలో కనిపించింది. అక్కడ ఎమ్మెల్యే ఉన్నారు, మాజీ ఎమ్మెల్యేలు ఉన్నారు... ప్రముఖులు ఉన్నారు.. ప్రజలు ఉన్నారు.. వేదికపై అందరి చూపు జెండాపైనే ఉంది కానీ... జెండా ఆవిష్కరణ చూసిన కొంత మంది కళ్ళు ఆ తప్పును గమనించాయి... ఆ తప్పును వెంటనే సరిదిద్దాయి. ఆ పతాకం మళ్లీ గౌరవంగా నిలబడింది. ఈ జరిగిన తప్పుకు సాక్షిగా రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని పెన్షనర్ భవనం నిలిచింది. పూర్తి వివరాల్లోకి వెళితే... స్వాంతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా స్థానిక పెన్షనర్ భవనంలో పదవీ విరమణ చేసిన ఉద్యోగస్తులంతా కలిసి జెండా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యేలు ప్రతాప్‌రెడ్డి, భీష్వ కిష్టయ్య, ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పెన్షనర్ భవన సంఘం పెద్దలు జెండా ఆవిష్కరణ చేపట్టారు. అతిరథ మహారథులు వచ్చారనో లేక జెండా ఎగరావేయాలనే ఆత్రుతనో తెలియదు కానీ మువ్వన్నెల జెండాను తలకిందులుగా ఎగరావేశారు. అది చూసిన నాయకులు, ప్రజలు వెంటనే చెప్పేలోగా అలాగే పై దాకా ఎగరవేశారు. అనంతరం గమనించిన వారు జెండాను మరల క్రిందికి దించి సరిచేసి ఎగరేశారు. ఈ విషయం చూసిన పలువురు నేతలు, ప్రజలు అనుభవం ఉన్నవారే తప్పు చేస్తున్నారుగా అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇలాంటివి ఎవరు కావాలని చేయకపోయినా చేసే పని నిదానంగా చూసి చేయాలి కదా అని ఈ విషయమై స్థానికంగా పలువురు చర్చించుకుంటున్నారు. ఏదిఏమైనా పెన్షనర్స్ సభ్యుల వల్ల జెండా పండగా రోజే జాతీయ జెండాకు ఘోర అవమానం ఎదురైంది



# జిల్లా ఉత్తమ అధికారులుగా పెద్దేముల్ తహసీల్దార్, ఎంఈఓ



తహసిల్దార్‌కు అవార్డును అందజేస్తున్న జిల్లా కలెక్టర్

**పెద్దేముల్, ఆగస్టు 15,ప్రభాతవార్త:**

79వ స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకొని వికారాబాద్ జిల్లా ఉత్తమ అధికారులుగా పెద్దేముల్ మండల తహసిల్దార్ ,మండల విద్యాధికారి ఎంపికయ్యారు. జిల్లా ఉత్తమ తహసిల్దార్‌గా వెంకటేష్ ప్రసాద్, ఉత్తమ యంఈఓగా నర్సింగ్‌రావులు ఎంపిక కావడంతో శుక్రవారం జిల్లాకలెక్టరేట్‌లో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్‌పి నారాయన్‌రెడ్డి, పరిగి, తాండూరు ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, బుయ్యని మనోహర్‌రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ తహసిల్దార్‌గా వెంకటేష్ ప్రసాద్, ఉత్తమ మండల విద్యాదికారిగా నర్సింగ్‌రావులు అవార్డులను అందుకున్నారు. వారి వారి శాఖల పరంగ జిల్లాలో ప్రతిభావంతమైన విశిష్ట సేవలను అందించిన నేపథ్యంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ గుర్తించి వారికి అవార్డులను ప్రధానం చేశారు. ఈ సందర్బంగా ఉత్తమ అవార్డులను అందుకున్న తహసిల్దార్, యంఈఓ మాట్లాడుతూ ఉత్తమ సేవలను అందించినందుకు ప్రభుత్వం గుర్తించి జిల్లా కలెక్టరేట్‌లోఅవార్డులను ప్రధానం చేయచడం చాల సంతోషంగా ఉందని, ఈ అవార్డులతో తమపై మరింత భాధ్యత పెరిగిందని అన్నారు. భవిషత్తులో మరింత మెరుగ్గా సేవలు అందించేందుకు తమవంతు కృషిచేస్తామని అన్నారు. ఇందూరు జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయ బృందం ఉత్తమ యంఈఓగా ఎంపికైన నర్సింగ్ రావును ఘనంగా సన్మానించారు.

# వర్షానికి దెబ్బతిన్న రోడ్డును బాగు చేయాలి

**షాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**



దెబ్బతిన్న రోడ్డును పరిశీలిస్తున్న నాయకులు

గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు హైతాబాద్ నాన్ధార్ఖాన్పేట్ రోడ్డు పూర్తిగా దెబ్బ తిని రాకపోకలకు ఇబ్బందిగా మారిందని, వెంటనే బాగు చేయాలని మాజీ ఎంపీటీసీ జయమ్మ వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు పెంటారెడ్డిలు అన్నారు. నాన్ధార్ఖాన్పేట్ గ్రామ సమీపంలో చెరువు కట్టపై పూర్తిగా రోడ్డు దెబ్బ తినడంతో ఆర్టీసీ బస్సులు రాకపోకలు నిలిపివేశాయన్నారు. ప్రైవేటు వాహనాలు సైతం నడప లేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. దీంతో నందరఖాన్ పేట్,లింగారెడ్డి గూడా,సాయిరెడ్డి గూడ గ్రామ ప్రజలకు ఇబ్బందిగా మారిందన్నారు. విద్యార్థులు పాఠశాలలకు వెళ్లలేక, రైతులు, వ్యాపారులు రాకపోకలు చేయలే క ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డును మరమ్మతు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ డిప్యూటీ సర్పంచ్ పొన్న నారాయణ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు బాలకృష్ణారెడ్డి, గౌండ్ల శ్రీను, మద్దూరి హరికృష్ణ రెడ్డి, ఎర్ర చిన్నం, అశోక్, బల్వంత్ రెడ్డి, మహేందర్, నందు, గ్రామప్రజలు ఉన్నారు.

# ట్రాఫిక్ కానిస్టేబుల్‌పై దాడి చేసిన వ్యక్తి రిమాండ్

**ఘట్‌కేసర్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

విధి నిర్వహణలో ఉన్న ట్రాఫిక్ కానిస్టేబుల్‌పై మద్యం మత్తులో దాడి చేసిన నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఘట్‌కేసర్ ఎస్‌ఐ శేఖర్ తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ యంనంపేట్ చౌరస్తాలో ఈనెల 13న సాయంత్రం 5:30 గంటలకు పోచంపల్లి మండలం జూలూరుకు చెందిన పెన్నింటి అజయ్‌రెడ్డి (27) తన ఫోక్స్‌వ్యాగన్ కారును రాంగ్‌రూట్‌లో కారును తీసుకొని వెళ్తుండగా అక్కడ విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ ఎస్.కృష్ణ కారును ఆపడానికి ప్రయత్నించగా అజయ్‌రెడ్డి మద్యం మత్తులో కానిస్టేబుల్ కృష్ణ పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ బూతు మాటలు తిడుతూ దాడి చేశాడు. ఇదది విడియో తీయడానికి ప్రయత్నించగా మొబైల్‌ను తీసుకొని పగులగొట్టాడు. కానిస్టేబుల్ కృష్ణ ఫిర్యాదుతో అజయ్‌రెడ్డిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

## ఒలింపియాడ్ పరీక్షలో విద్యార్థుల సత్తా

**కొడంగల్ రూరల్, ఆగస్టు 15 (ప్రభాతవార్త):** ఇండియన్ టాలెంట్ ఒలంపియాడ్ పరీక్షలో కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. పాఠశాలకు చెందిన యశ్వంత్ స్టేట్ టాపర్‌గా నిలవగా ఎస్.వరుణ్, రిషి, లక్కీ, శ్రీచరణ్, సాహితి, విశాల, బిలాల్‌లు ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ డివి.నరేశ్‌రాజ్ తెలిపారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి కృష్ణంరాజు చేతుల మీదుగా విద్యార్థులకు ప్రశంస పత్రాలు, మెడల్స్ అందించారు. కృష్ణంరాజు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబర్చడం అభినందనీయం అన్నారు. తల్లిదండ్రుల ఆశయ సాధన కోసం విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు డి.వెంకటయ్య, ఉపాధ్యాయులు వేదావతి, శకుంతల, నాగేంద్రమ్మ, సునీత, మీరాజ్, ప్రభాకర్, ఆఫ్రా, నాస్రిన్, కేశవులు, సంగీత, మల్లికార్జున్, మల్లీశ్వరీ, ఫాతీమా, హకీమ్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

## పశు వైద్యుడు చంద్రశేఖర్ రెడ్డికి ఉత్తమ పురస్కారం



ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి చేతుల మీదుగా ఉత్తమ పురస్కారాన్ని అందుకుంటున్న పశు వైద్యుడు చంద్రశేఖర్ రెడ్డి.

**షాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** రేగడి దోస్వాడ పశువైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డికి ఉత్తమ సేవలు అందించినందుకు ఉత్తమ పురస్కారం వరించింది. శుక్రవారం స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి చేతుల మీదుగా ఉత్తమ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, వీరప్పల్లి శంకర్, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మధుసూదన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు ప్లేట్స్ , టై బెల్టు పంపిణీ

**తలకొండపల్లి ఆగస్టు15, ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని మెదక్ పల్లి గ్రామంలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పలువురు విద్యార్థుల నృత్యాలు ఉపన్యాసాలను గ్రామస్తులను అలరించాయి. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దరువుల శంకర్ 6000 రూపాయల విలువ గల ప్లేట్స్, వాటర్ బాటిల్, తిరుమల్ విష్ణు గౌడ్ 6000 రూపాయల విలువగల టై బెల్టులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సంతోష్, ఉపాధ్యాయులు కాత్యాయిని, కవిత, ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు దరువుల శంకర్, కాంగ్రెస్ నాయకులు విష్ణు గౌడ్, మాజీ రైతు కమిటీ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, మాజీ చైర్మన్ యాద య్య , అంగన్వాడి టీచర్ జయమ్మ శశికళ రమాదేవి,నాయకులు సుధాకర్ రెడ్డి, రామచంద్రయ్య, రజనీకాంత్, పాండు, నవీన్, వంశీ, వినోద్, తదితరులున్నారు.

## సిపిఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

**ఘట్‌కేసర్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** ఈనెల 19 నుంచి 22 వరకు కుత్బుల్లాపూర్ షాపూర్‌నగర్ మహారాజా పంక్షన్‌హాలులో జరుగనున్న సీపీఐ రాష్ట్ర 4వ మహసభలను విజయవంతం చేయాలని ఏఐటీయూసి జిల్లా నాయకులు కల్లూరి జయచంద్ర, ఘట్‌కేసర్ మండల సీపీఐ కార్యదర్శి లొట్టి ఈశ్వర్‌లు పిలుపునిచ్చారు. సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో మహాసభల ప్రచార రథాన్ని వారు జెండా ఊపి ప్రారంభించారు. ఘట్‌కేసర్, పోచారం, అన్నోజీగూడ, ప్రతాపసింగారం, కాచవానిసింగారం, నారపల్లి, జోడిమెట్ల, చౌదరిగూడ, రాజీవ్‌గృహకల్ప, ఎదులాబాద్, తదితర కాలనీల్లో ప్రచార చేశారు. సీపీఐ జెండాలు, బ్యానర్లు ప్రదర్శిస్తూ మహాసభలకు రావాలని వాహనంలో ప్రచారం నిర్వహించారు. మండల కార్యవర్గసభ్యులు సంపంగి సదాశివ, లత, రేణు, యాదవ్, సాంబశివ, రమేశ్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ నాయకుడిని కోల్పోవడం బాధాకరం : మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి



.వెంకటయ్య పార్థివదేహాన్ని సందర్శించిన మహేశ్‌రెడ్డి

**దోమ.ఆగష్టు 15 ప్రభాతవార్త :** మండల పరిధిలోని దాదాపూర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కుర్వ వెంకటయ్య (72) అనారోగ్యంతో మరణించడం జరిగింది.మరణించిన విషయం తెలుసుకొన్న పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి శుక్రవారం నాడు వారి స్వగ్రామంనకు వెల్లి పార్థివాదేహానికి నివాళ్ళు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ సందర్భంగా మాజి ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి మాట్లాడుతూ దోమ మండలము మాజి యంపిపి చంద్రకళ తండ్రి వెంకటయ్య అకాల మరణం చెందడం బాదాకరం అని అన్నారు.బిఆర్ఎస్ పార్టీలో ఉంటు గ్రామములో ప్రజలకు సేవచేస్తున్న సీనియర్ నాయకులు వెంకటయ్య మృతి పార్టీకి తీరనిలోటని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ పిఎసీఎస్ చేర్మెన్ ప్రభాకర్‌రెడ్డి,మాజీజడ్పీటీసీ లక్ష్మయ్య,మాజీ మండల సర్పంచులసంఘం అధ్యక్షులు కే.రాజిరెడ్డి,మాజివైస్‌యంపిపి మల్లేశం, పార్టీ అద్యక్షులు గోపాల్,కోఆప్షన్‌సభ్యులు ఖాజపాషా,పరిగి మండలఅధ్యక్షులు ఆంజనేయులు,అశోక్‌వర్ధన్‌రెడ్డి,గ్రామనాయకులు ప్రకాశ్‌రెడ్డి,గురుచరణ్, నర్సిములు, మొగులయ్య గౌడ్,దస్తయ్య,బుగ్గయ్య,ఈశ్వర్,మహేష్ ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవల నిర్వహణకు లయన్స్‌క్లబ్ కృషి



ఘట్‌కేసర్‌లో జెండావిష్కరణలో పాల్గొన్న లయన్స్‌క్లబ్ సభ్యులు

**ఘట్‌కేసర్, ఆగష్టు 15, ప్రభాతవార్త:** సామాజిక సేవలను నిర్వహించేందుకు లయన్స్‌క్లబ్ ఎల్లప్పుడూ సిద్దంగా ఉంటుందని లయన్స్‌క్లబ్ ఆఫ్ ఘట్‌కేసర్ చార్టెడ్ లయన్ సార శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలోని లయన్స్‌క్లబ్‌లో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా వాసవీటవర్స్ ఆవరణలో అధ్యక్షులు సార శ్రీనివాస్‌గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో లయన్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి బచ్చు ప్రమోద్‌గుప్త, ఉపాధ్యక్షులు రేసు లక్ష్మారెడ్డి, ఉడుత హిమబిందు, కోశాధికారి సన్నిధి ప్రసాద్, క్లబ్ మెంబర్‌షిప్ చైర్‌పర్సన్ బచ్చు నగేశ్‌గుప్త, సగ్గు వేణు మాధవ్, లంబ సత్యనారాయణ, చందుపట్ల లక్ష్మారెడ్డి, చుక్కల రవిశంకర్, ఎస్.రాజు, లక్ష్మి, మాధవి, మమతశర్మ, రవికుమార్, నంబియార్, నరేశ, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



శామీర్‌పేట సొసైటీ పరిధిలోని ఎంసిపల్లి సంఘం కార్యాలయం వద్ద ఆ సొసైటీ చైర్మన్, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన దృశ్యం



.దేవరయాంజాల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సైనికుటు, మాజీ ప్రజాప్రతినిధుల,నాయకుల దృశ్యం



ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయం వద్ద జాతీయజెండావిష్కరణలో పాల్గొన్న కమిషనర్ రాజేశ్‌గౌడ్, మాజీ చైర్‌పర్సన్ పావనిజంగయ్యయాదవ్



పోలీస్‌స్టేషన్‌లో జాతీయపతాకాన్ని ఆవిష్కరిస్తున్న సీఐ బాలస్వామి



పోచారం మున్సిపల్ వద్ద జెండావిష్కరణలో పాల్గొన్న ప్రత్యేకాధికారి విధ్యాధర్, మాజీ చైర్మన్ కొండల్‌రెడ్డి

# మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా ముువ్వన్నెల జెండా రెపరెపలు

**శామీర్‌పేట ఉమ్మడి మండలంలో**

**శామీర్‌పేట, ఆగష్టు 15, ప్రభాతవార్త :** శామీర్‌పేట ఉమ్మడి మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం ఉదయం శామీర్‌పేట మండలంలో, మూడుచింతలపల్లి మండలంలో, తూంకుంట మున్సిపాల్టీలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. శామీర్‌పేట రైతు సేవాసహకార సంఘం వద్ద, ఆ తరువాత ఎంసిపల్లిలోని సంఘం ఆఫీస్ వద్ద జాతీయ పతాకాన్ని సొసైటీ చైర్మన్, డిఎంసిఎంఎస్ వైస్‌చైర్మర్ ఆర్.మధుకర్‌రెడ్డి జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. శామీర్‌పేట తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ యాదగిరిరెడ్డి, మండల పరిషత్ వద్ద ఎంపిడిఓ మమతాబాయి, ఎంసిపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ వెంకటనర్సింహ్మారెడ్డి, ఇన్‌చార్జి ఎంపిడిఓ మమతాబాయి, తూంకుంట మున్సిపల్ కార్యాలయం వద్ద కమిషనర్ ఎంఎస్ఆర్ జ్యోతి, అలియాబాద్ మున్సిపల్ ఆఫీస్ వద్ద కమిషనర్ చంద్రశేఖర్, ఎంసిపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద కమిషనర్ పవన్‌కుమార్‌లు జాతీయ పతకాలను ఆవిష్కరించారు. శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ వద్ద సిఐ శ్రీనాథ్, తుర్కపల్లి జీనోమ్‌వ్యాలీ పిఎస్ వద్ద సిఐ గురువయ్య జాతీయ పతకాలను ఆవిష్కరించారు. వివిధ పాఠశాలల వద్ద ప్రధానోపాధ్యాయులు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, యువజన సంఘాలు, పలు కమ్యూనిటీ హాల్స్ వద్ద నిర్వాహకులు, మాజీ ప్రజాప్రతినిధులు, మండలాల పార్టీల అధ్యక్షులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మాజీ ప్రజాప్రతినిధులు, పలువురు అధికారులు, సిబ్బంది, సొసైటీ డైరక్టర్లు, పలువురు నాయకులు, ఉపాద్యాయులు, విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

**తూంకుంట మున్సిపాల్టీ పరిధిలో...**

దేవరయాంజాల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పార్టీలకు అతీతంగా అందరు కలిసి జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. శుక్రవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దేవరయాంజాల్‌లో ప్రైమరీ స్కూల్ వద్ద అఖిల పక్ష పార్టీల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ సైనికులు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. మాజీ సైనికులు నానిగళ్ల లక్ష్మణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మాజీ సైనికులు గడ్డమీది స్వామి కూడ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి, అల్వాల్ సొసైటీ డైరక్టర్ ఎన్.యాదగిరి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి.మహిపాల్‌రెడ్డి, మేడ్చల్ జిల్లా ఆర్టీఏ మెంబర్,తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, మాజీ సర్పంచు ఇ.శ్రీనివాస్‌ముదిరాజ్, మాజీ ఉపసర్పంచు టి.శంకర్‌గౌడ్, మున్సిపల్ బిజెపి అధ్యక్షులు పి.నర్సింహ్మారెడ్డి, రామాలయ మాజీ చైర్మన్ పి.వీరారెడ్డి, మాజీ కౌన్సిలర్ పి.నర్సింగ్‌రావుగౌడ్, ఆలయ ధర్మకర్తలు, ఉపాద్యాయులు, పలువురు నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు. ..అలియాబాద్‌లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హనుమాన్ దేవాలయం వద్ద శామీర్‌పేట మండల రైతుబంధు మాజీ అధ్యక్షులు కంటం కృష్ణారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సిఐటియు ఆఫీస్ వద్ద జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఆ గ్రామానికి చెందిన పలువురు నాయకులు, గ్రామపెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా తూంకుంట మున్సిపల్ 7వ వార్డు మాజీ కౌన్సిలర్ ఎద్దు లక్ష్మినాగేశ్‌యాదవ్ పలు కాలనీల్లో పాల్గొని జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. దేవరయాంజాల్‌లో మాజీ సర్పంచు ఇ.శ్రీనివాస్‌ముదిరాజ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. శామీర్‌పేట సుభాష్‌చంద్రబోస్ విగ్రహం వద్ద జాతీయ పతాకాన్ని సంఘ యువకులు ఆవిష్కరించారు. దీనిలో గ్రామ మాజీ సర్పంచు బి.కిషోర్‌యాదవ్, డైరక్టర్ వంగ భూమిరెడ్డి, పలువురు నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు. మజీద్‌పూర్‌లో శామీర్‌పేట మండల బిజెపి కార్యాలయం వద్ద జిల్లా బిజెపి అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దీనిలో మాజీ వైస్‌ఎంపిపి వి.హృదయ్‌కుమార్, పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు. వివిధ గ్రామాల్లో, వార్డులలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో గ్రామాల నాయకులు, పెద్దలు యువకులు విద్యార్థులు పాల్గొన్నారు.

**ఘట్‌కేసర్ మండలంలో..**

**ఘట్‌కేసర్, ఆగష్టు 15, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలపై అధికారులు, ప్రజాప్రతినిధులు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయగీతాన్ని ఆలపించి వందన సమర్పణ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, వార్డులో కూడళ్ల వద్ద మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీల యువజన సంఘాల వద్ద, కాలనీ సంక్షేమ సంఘాల ఆవరణల్లో అధ్యక్షులు జాతీయపతాకావిష్కరణ చేశారు. జాతిపిత మహాత్మా గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్.అంబేద్కర్‌ల చిత్రపటాలకు పూలమాళలు వేసి నివాళులు అర్పించి జెండావిష్కరణ గావించారు. ఘట్‌కేసర్ పురపాలక సంఘ కార్యాలయం ఆవరణలో మహాత్మాగాంధీ విగ్రహానికి మున్సిపల్ కమిషనర్ పంజాల రాజేశ్‌గౌడ్ పూలమాళ వేసి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. తహసీల్ కార్యాలయంపై తహశీల్దార్ డిఎస్.రజిని, పోలీస్ స్టేషన్ వద్ద ఇన్‌స్పెక్టర్ ఎం.బాలస్వామి, రైతు సేవా సహకార సంఘం వద్ద చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, కమ్యూనిటి ఆసుపత్రి ఆవరణలో సూపరింటెండెంట్ లింగస్వామి, పశువైద్యశాల వద్ద పశువైద్యాధికారిణి పద్మిని, స్నేహమహిళా సొసైటీపై అధ్యక్షురాలు సుమతి, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ఎస్ఆర్ఓ నవీన్, ఘట్‌కేసర్ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పాపిరెడ్డి, బాలికల ఉన్నత పాఠశాలలో జిహెచ్‌ఎం విజయ, శాఖగ్రంధాలయ ఆవరణలో అటెండర్ నవనీత, బిజెపి కార్యాలయం వద్ద మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, అంబేద్కర్ చౌరస్తాలోని వాసవీటవర్స్ ఆవరణలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సార శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ దిమ్మె వద్ద మున్సిపల్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, ఎదులాబాద్ రైతువేదిక వద్ద మండల వ్యవసాయాధికారిణి లావణ్య, ప్రతాపసింగారం రైతువేదిక వద్ద ఏఈఓ మంజుల, ఘట్‌కేసర్ రెడ్డి సంఘంపై అధ్యక్షులు కట్టా జనార్ధన్‌రెడ్డి, గెలాక్సీ టైలర్స్ వద్ద డిఐ జె.శ్రీనివాస్, ఘణాపూర్ కేపీఆర్‌ఐటీలో చైర్మన్–మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డిలు జాతీయజెండాను ఎగురవేశారు. అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రబుద్ధభారత్ సంస్థ, గట్టుమైసమ్మ ఆటో యూనియన్‌ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ జెండావిష్కరణ చేశారు. మున్సిపల్‌లో ఉత్తమ సేవలు అందించిన సిబ్బంది, కార్మికులకు కమిషనర్ రాజేశ్ సన్మానం చేసి ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపిలు ఏనుగు సుదర్శన్‌రెడ్డి, బండారి శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ మేనేజర్ సతీష్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాలరెడ్డి, నాయబ్ తహశీల్దార్ రాజేందర్, గిర్దావర్లు సాయిరాం, కావ్య, మాజీ మున్సిపల్ వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, సొసైటీ డైరక్టర్లు రేసు లక్ష్మారెడ్డి, గోపు బాలరాజ్‌యాదవ్, మాజీ ఎంపిటిసిలు మేకల నర్సింగ్‌రావు, కొమ్మిడి శోభారాణి, కందుల కుమార్, మాజీ సర్పంచ్ మెడబొయిన వెంకటేశ్, పోతబత్తిని స్టీవెన్, మాజీ కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, బొక్క సంగీత ప్రభాకర్‌రెడ్డి, బండారి అంజనేయులు, కొమ్మిడి అనురాధ, ఎస్‌కె.జహంగీర్, మాజీ కోఆప్షన్ సభ్యులు బొక్క సురేందర్‌రెడ్డి, పల్లె అరుణ, మాజీ ఉపసర్పంచులు ఎంపాల సుధాకర్‌రెడ్డి, కొమ్మిడి దామోదర్‌రెడ్డి, వార్డుఅధికారులు, మాజీ వార్డుసభ్యులు, నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈసందర్భంగా స్వాతంత్ర్య దినంలో పాల్గొన్న వారికి మిఠాయిలు పంపిణీ చేశారు. అవుషాపూర్, అంకుశాపూర్, ఎదులాబాద్, ఘణాపూర్, మర్రిపల్లిగూడ, మాదారం (పాత గ్రామపంచాయతీ) వార్డు కార్యాలయాల వద్ద జాతీయ పతాకాన్ని ప్రతిసారి ఎగుర వేస్తారని ఈసారి జెండావిష్కరణ చేయక పోవడంతో స్థానికులు విస్మయం వ్యక్తం చేశారు.

**పోచారం మున్సిపల్ పరిధిలో...**

**ఘట్‌కేసర్ రూరల్, ఆగష్టు 15, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ పరిధిలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పోచారం మున్సిపల్ కార్యాలయం ముందు ప్రత్యేకాధికారి విధ్యాధర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి మున్సిపల్ కార్యాలయం వద్ద, అన్నోజీగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, సూర్య యూత్, ఆగాపే అనాధాశ్రమం, యువజన సంఘాల ఆవరణలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసి జాతీయగీతం ఆలపిస్తూ వందన సమర్పణ చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైఎస్‌చైర్మన్ నానావత్ రెడ్డియానాయక్, మేనేజర్ అశోక్, మాజీ కౌన్సిలర్లు సుర్వి రవీందర్‌గౌడ్, మెట్టు బాల్‌రెడ్డి, సింగిరెడ్డి సాయిరెడ్డి, మాజీ సర్పంచ్ బాలగౌని నర్సింహులుగౌడ్, మాజీ ఎంపిటిసి పులకంటి భాస్కర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఆకిటి బాల్‌రెడ్డి, స్యూ యూత్ అధ్యక్షులు బోయపల్లి రాజేశ్వర్‌రెడ్డి, నాయకులు నానావత్ బిక్కునాయక్, బద్దం జగన్మోహన్‌రెడ్డి, నర్రి కాశయ్య, అబ్బువతి నర్సింహ్మా, సింగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, సుర్వి శ్రీనివాస్‌గౌడ్, అక్రమ్ ఆలీ, శంకర్, శ్రీశైలం, బాలకృష్ణారెడ్డి, నానావత్ జితేందర్‌నాయక్, కొంతం మోహన్‌రెడ్డి, బద్దం శ్రీనివాస్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, రాజేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదరించే మనసుండాలి ..ఆస్తులు అంతస్తులు అవసరం లేదు

### ప్రముఖ ఫిలాంతరఫిస్ట్, యువ వ్యాపారవేత్త సిద్ది రెడ్డి కందకట్ల

**షాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** అభాగ్యులను ఆదుకునేందుకు జాలి చూపాల్సిన అవసరం లేదు చేయూతనిచ్చే చేతులు చాలు... ఆదరించే మనసుంటే చాలు ఆస్తులు అంతస్తులు అవసరం లేదు అని యువ వ్యాపారవేత్త , రాక్ ఫీల్డ్ విద్యాసంస్థల చైర్మన్, ప్రముఖ ఫిలాంతరఫిస్ట్ సిద్ది రెడ్డి కందకట్ల తెలిపారు. షాబాద్ మండలం నాగర్ గూడ శ్రీ చైతన్య హై స్కూల్ లో శుక్రవారం స్వాతంత్ర దినోత్సవం, కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ ప్రసాద్ సిద్దాపురం అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిద్ది రెడ్డి కందకట్ల, ప్రముఖ తెలుగు సినీ హీరో ఇంద్రసేనా బోద్దం (ఇంద్ర), ప్రశాంత్ రెడ్డి, రాక్ ఫీల్డ్ విద్యా సంస్థల ఎండి రోహిత్ రెడ్డి ప్రభృతులు హాజరైనారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ,ఉపన్యాసాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సిద్ది రెడ్డి కందకట్ల మాట్లాడుతూ తన జీవితము చిన్నతనం నుంచి ఎన్నో అష్ట కష్టాలకు, అవమానాలను భరిస్తూ అంచెలంచెలుగా పెరిగినట్టు వివరించారు. అతి సామాన్య కుటుంబంలో పుట్టి విద్య తన తల్లి సహాయంతో చదవడం జరిగిందని ఉదహరించారు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలో ఏ మూలన కూడా పేద విద్యార్థులు తనలాంటి కష్టాలు పడకూడదని నాణ్యమైన విద్య పొందుతూ భావి జీవితంలో విద్యావంతుడుగా ఉన్నత ఉజ్వల భవిష్యత్తు కలిగిన భావి భారత పౌరులుగా రాణించాలన్నదే తన జీవిత ఆశయమని ఉద్బోధించారు. ప్రముఖ సినీ హీరో సోను సూద్ సామాజిక ఉదారత స్ఫూర్తితో సమాజానికి తన వంతు సహకారం అందిస్తూ పేద జీవితాలలో వెలుగు నింపాలన్నదే తన ధ్యేయమన్నారు. పాఠశాల అభివృద్ధిలో తన వంతు సహకారాన్ని అందించేందుకు ఎప్పుడు ముందుంటానని తెలియజేశారు. ప్రముఖ సినీ హీరో ఇంద్ర మాట్లాడుతూ జీవితం ఎప్పుడు పూల పాన్పు కాదని కష్టపడితే మంచి భవిష్యత్తు ఉంటుందని సూచించారు. పాఠశాల కరస్పాండెంట్ ప్రసాద్ మాట్లాడుతూ తమ పాఠశాల అభివృద్ధికి వధాన్యులు ముందుకు వచ్చి సహకరిస్తే మరింత విద్యార్థుల తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ప్రిన్సిపల్ శ్రీరాములు, క రెస్పాండెంట్ శిరీష, శివ, సుశాంత్, నరేందర్, ఉపాధ్యాయులు మధు , స మంత నాయక్ , ప్రవీణ్ , అనురాధ,ప్రవళిక, సునంద, మాధ వి, శిరీష, నేహా, సునీత, శ్రీలత, అపర్ణ, పావని, శిల్ప, రా జేందర్, ప్రభావతి,సఫియా, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు మరువలేనివి



**అత్తాపూర్ ఆగస్టు15,ప్రభాతవార్త :** దేశం కోసం స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలు మరువలేనివని వారి అడుగుజాడల్లో యువత నడవాలని రాజేంద్రనగర్ కార్పొరేటర్ అర్చన జయప్రకాష్ పేర్కొన్నారు.శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని శివరాంపల్లి,ఉప్పర్‌పల్లి,ఎర్రబోడ ,బుద్వేల్‌లోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన స్వతంత్ర్య వేడుకలకు ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ అర్చన జయప్రకాష్ హాజరై జాతియ జెండాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులను త్యాగాలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు ధర్మారెడ్డి ,గిరిబాబు సూర్య ప్రకాష్ రెడ్డి, నవీన్ కుమార్ ,రాజు గౌడ్ ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



**అత్తాపూర్ ఆగస్టు15,ప్రభాతవార్త :** అత్తాపూర్ శ్రీ సూర్య భగవాన్ దేవాలయంలో శ్రావణ మాస శుభసందర్భంగా ఘనంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమైన ఈ మహోత్సవం, అభిషేకం, అలంకరణ, గణపతి హోమం వంటి పూజా కార్యక్రమాలతో కొనసాగింది. మధ్యాహ్నం 11:20 గంటలకు పండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామి వారి కళ్యాణం వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం పూలతో, విద్యుత్ దీపాలతో అద్భుతంగా అలంకరించారు.భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కళ్యాణోత్సవాన్ని తిలకించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు మహా ప్రసాదాన్ని అందజేశారు.

## దోమ మండల ఉత్తమ అధికారులుగా రాజేశ్,పర్వేజ్

**దోమ.ఆగష్టు 15 ప్రభాతవార్త :** దోమ మండలంలో ప్రభుత్వ కార్యాలయములో పని చేస్తున్న ఇద్దరు అధికారు లు మండల ఉత్తమ అదికారులుగా గుర్తింపు పొందారు.దోమ తహాసిల్‌దార్ కార్యాలయములో పని చేస్తున్న సినియర్ అసిస్టెంట్ పర్వేజ్,దోమ మండల పరిషత్ కార్యాలయములో పని చేస్తున్న పంచాయతీ కార్యదర్శి రాజేశ్ ఉత్తమ అదికారులుగా జిల్లా అదికారులు గుర్తించారు.ఈ విషయంపై స్వాతంత్ర్య దినో త్సవం సందర్భంగా వికారాబాద్‌జిల్లా కలెక్టర్ కార్యాలయములో కలెక్టర్ ప్రతీక్‌జై న్,పర్గిఎమ్మెల్యే రాం మోహన్‌రెడ్డి,చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రేమావతి పేటలోని బిజెపి ఆఫీస్ దగ్గర రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో సురేష్ ముదిరాజ్, భవాని దాస్, నరోత్తం రెడ్డి, ఎడ్లకాడి రవి, విశ్వనాథ్ సాగర్, పుస్తకాల మురళి, నెల్లుట్ల జగన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న తహసీల్దార్ బి.రాములు,ఇతర అధికారులు,బిజెపి నేత శ్రీధర్,పోలీసులు అధికారులు

## హైందవుల ఆధ్వర్యంలో ఆటో ర్యాలీ

**గజ్వేల్, ఆగస్టు 15 (ప్రభాతవార్త):** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గజ్వేల్ పట్టణంలో హైందవ సోదరుల ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలను ఆటోలపై ఏర్పాటుచేసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హైందవ సోదరులు మాట్లాడుతూ ప్రజల్లో జాతీయభావం పెంపొందించాలన్న ఉద్దేశ్యంతో స్వాతంత్ర్య సమర యోధుల చిత్రపటాలతో ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. జెండా ఆవిష్కరించిన అనంతరం ఉదయం అంగడిపేట హనుమాన్ దేవాలయం నుండి ఇందిరాపార్కు మీదుగా స్వామి వివేకానంద విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి స్వాతంత్ర సమరయోధులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో హైందవ సంఘాల నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## మండల కార్ యూనియన్ నూతన కమిటీ

**కోహెడ, ఆగస్టు 15, ప్రభాతవార్త :** కోహెడ మండల కార్ యూనియన్ నూతన అధ్యక్షులుగా మంద శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవా ధ్యక్షులుగా బొమ్మగాని శివకుమార్‌గౌడ్, తిప్పారపు నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా బండ రాజశేఖర్, కోశాధికారిగా గద్దల రమేష్, ఉపాధ్యక్షులుగా జాగిరి ప్రశాంత్, పెసరు సుధాకర్,నేరెళ్ల సదానందంలను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా గుగ్గిళ కపిల్, బండారి రవి, పైడి రమేష్, ఉప్పరపెల్లి సంపత్, కంకణాల సాయినాథ్‌రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఉత్తమ వైద్య అధికారిణిగా నికిత



**కేశంపేట ఆగస్టు 15 ప్రభాతవార్త**

కేశంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యురాలిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ నిఖితకు ఉత్తమ వైద్యురాలి అవార్డు వరించింది. ఈ అవార్డును స్వతంత్ర దినోత్సవం 15 ఆగస్టు రోజున రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకున్న డాక్టర్ నికిత. అవార్డు అందుకోవడం పట్ల ఆసుపత్రి సిబ్బంది డాక్టర్ నికితకు అభినందనలు తెలిపారు.


### కొత్తపేట జడ్పిహెచ్ఎస్ పాఠశాలకు మైక్ సెట్ అందజేత



**కేశంపేట ఆగస్టు 15 ప్రభాతవార్త**

కేశంపేట మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, ప్రతిరోజు ఉదయం ప్రార్థనల కోసం మైక్ సెట్ అవసరమని ఉపాధ్యాయులు గుర్తించారు. ఈ విషయాన్ని మాజీ ఎంపిటిసి పసుల మల్లేష్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లగా, విద్యార్థుల సౌకర్యార్థం తన సొంత డబ్బులతో ..35,000 వేల విలువగల నూతన మైక్ సెట్‌ను పాఠశాలకు అందజేశారు. మైక్ సెట్ ను అందించిన మల్లేష్ యాదవ్ ను ఎంఈఓ చంద్రశేఖర్ శాలువాతో సత్కరించారు. ఉపాధ్యాయులు గ్రామస్తులు మల్లేష్ యాదవ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ కమ్లికర్ నవీన్ కుమార్, మాజీ మండల కోఆప్షన్ సభ్యులు జమాల్ ఖాన్, మాజీ సర్పంచ్ జగదీష్, మాజీ ఎంపిటిసి పసుల నరసింహ, మాజీ ఉప సర్పంచ్ నరేష్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గణేష్ గౌడ్, వార్డు సభ్యులు కృష్ణ, పాలది శ్రీను, మామిడి యాదయ్య, బండారి దశరథ, అంజయ్య, నరసింహులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ తహసీల్దార్‌గా యాదగిరిరెడ్డి




శామీర్‌పేట తహసీల్దార్ యాదగిరిరెడ్డి ఉత్తమ తహసీల్దార్‌గా జిల్లా కలెక్టర్ మనుచౌదరి చేతుల మీదుగా ప్రశంసపత్రాన్ని అందుకున్న దృశ్యం

**శామీర్‌పేట, ఆగస్టు 15, ప్రభాతవార్త**

శామీర్‌పేట మండల తహసీల్దార్ యాదగిరిరెడ్డి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్తమ తహసీల్దార్‌గా అవార్డును ప్రశంసపత్రాన్ని మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి చేతులమీదుగా అందుకున్నారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ మనుచౌదరి నుంచి ఆయన ప్రశంసపత్రాన్ని అందుకున్నారు. తహసీల్దార్ యాదగిరిరెడ్డిని జిల్లా కలెక్టర్ మనుచౌదరి, జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్‌రెడ్డి, రాధికగుప్తాలు అభినందించారు. శామీర్‌పేట మండల తహసీల్దార్ యాదగిరిరెడ్డికి ఉత్తమ అవార్డు ప్రశంస పత్రం అందుకోవటం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు. విధి నిర్వాహణలో ప్రోత్సహకాలు అందటం మరింత ఉత్సాహాన్ని అందిస్తుందన్నారు.

### ఎంపిఒ శ్రీలత, సెక్రటరీలు శ్రీనివాస్ రాజులకు ఉత్తమ అవార్డు



అవార్డు అందుకుంటున్న నందివనపర్తి సెక్రెటరీ శ్రీనివాస్

**యాచారం ఆగస్టు15, ప్రభాతవార్త..**

యాచారం మండలం లో పనిచేస్తున్న ఎంపీ శ్రీలతకు విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభను చాటినందుకు, మండల పరిధిలోని మాల్ గ్రామ పంచాయతీ జాతీయస్థాయిలో ఉత్తమ అవార్డు సాధించినందుకు కార్యదర్శి రాజుకు అవార్డు ప్రధానం చేశారు. నంది వనపర్తి గ్రామానికి చెందిన ప్రతి కార్యదర్శి శ్రీనివాస్ కు జిల్లా కలెక్టర్ కార్యాలయం లో అవార్డులు అందజేశారు.

## భావి భారత పౌరుల రక్షణే మా ధ్యేయం ఫౌండేషన్ చైర్మన్ లచ్చిరెడ్డి




**మంచాల ,ఆగస్టు 15, ప్రభాతవార్త :**

మంచాల జడ్.పి.హెచ్.ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో జన సందేశ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 5 న బాలికలకు ఉచిత కంటి పరీక్షలు నూట ముప్పై మందికి నిర్వహించగా 30 మందికి కంటి అద్దాలు అవసరమని గుర్తించారు.అందులో భాగంగా స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా శుక్రవారం 30 మందికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జన సందేశ్ ఫౌండేషన్ చైర్మన్ లచ్చిరెడ్డి ,ప్రధాన కార్యదర్శి దాన్నే భాషయ్య ,ఫౌండేషన్ సభ్యులు వింజమూరి వెంకట్ రెడ్డి, సాధురం, ఐ హాస్పిటల్ డాక్టర్ ఎమ్మెస్ రెడ్డి, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ క్యాంప్ కోఆర్డినేటర్ అశ్వాల బాల్ రాజ్, గ్రామస్తులు కడారి లింగ, మహేష్, మొగిలి మహేష్, గౌరశేఖర్ ,ఏర్పుల బాలరాజ్, గ్యార యాదయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



రంగారెడ్డి కలెక్టరేట్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా ఉత్తమ ఎంపిడివో అవార్డును తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు వేం. నరేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి చేతుల మీదుగా అందుకుంటున్న తలకొండపల్లి ఎంపిడివో శ్రీకాంత్



కేశంపేట ఎంపీడీవో కార్యాలయం ఎంపీడీవో కిష్టయ్య



కేశంపేట ఎమ్మార్వో కార్యాలయం ఎమ్మార్వో ఆజం అలీ




యాచారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అయ్యప్ప జెండా ఎగరవేస్తున్న దృశ్యం



యాచారం పోలీస్ స్టేషన్‌లో సీఐ నందీశ్వర్ రెడ్డి సిబ్బంది



తహసీల్దారు కార్యాలయం వద్ద జాతీయ జెండావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, నాయకులు




నందిగామలో తహసీల్దార్ కార్యాలయం ముందు జెండా వందనం చేస్తున్న నాయకులు.



ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో జెండా ఎగురవేస్తున్న దృశ్యం



పిఏసిఎస్ కార్యాలయం ఎదుట జెండా ఎగురవేస్తున్న గంప వెంకటేశ్‌గుప్త



మొయినాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల దృశ్యం

# రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా త్రివర్ణ శోభితం

**కేశంపేట మండలంలో...**

**కేశంపేట ఆగస్టు 15 ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని గ్రామా పంచాయితీ కార్యాలయాలలో మరియు కేశంపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో, ఎంఆర్ఓ, పోలీస్ స్టేషన్, వ్యవసాయ కార్యాలయం, ప్రాథమికోన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రల తో పాటు మండల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయంలో ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు మువ్వన్నెల త్రివర్ణ పథకావిష్కరణ 15 ఆగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమాలలో ఆయా శాఖలకు చెందిన అధికారులు ఎమ్మార్వో ఆజం అలీ, ఎంపీడీవో కిష్టయ్య, సిఐ నరహరి, ఎస్సై రాజ్ కుమార్ లతోపాటు ఆయా శాఖల అధికారులు మండల పరిధిలోని కాంగ్రెస్ నాయకులు, యువకులు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**యాచారం మండలంలో..**

**యాచారం,ఆగస్టు 15, ప్రభాతవార్త :** యాచారం మండలం కేంద్రంలోని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో విద్యాసంస్థలలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం యాచారం పోలీస్ స్టేషన్లో సీఐ నందీశ్వర్ రెడ్డి జాతీయ జెండా ఎగరవేశారు, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ అయ్యప్ప, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాధా రాణి, మహిళా సమైక్య భవనంలో అధ్యక్షురాలు రమావత్ ప్రేమలత, వికలాంగుల భవనంలో అధ్యక్షులు యాదయ్య, మండల వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద ఏవో రఘునాథ్, పశుసంవర్ధక శాఖ కార్యాలయం వద్ద రేఖ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్ రెడ్డి, మండల సామాజిక ఆరోగ్య కేంద్రంలో సూపరిండెంట్ డాక్టర్ నవీన్, విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద ఏఈ శ్రీనివాస్,మండల విద్యా వనరుల కార్యాలయంలో ఎంఈఓ పందు రంగారెడ్డి, యాచారం గ్రామపంచాయతీలో కార్యదర్శి తిరుపతయ్య, 24 గ్రామ పంచాయతీలలో ఆయా గ్రామాల కార్యదర్శులు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఆ గ్రామంలో ఉన్న యువజన సంఘాల, వివిధ కార్యాలయాలలో స్వాతంత్ర దినోత్సవ జెండా ఎగరవేశి స్వీట్లు పంపిణీ చేసి, ఘనంగా పండుగ జరిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ సర్పంచులు వార్డ్ మెంబర్లు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**జిల్లేడు చౌదరిగూడెం మండలంలో...**

**జిల్లేడు చౌదరిగూడెం, అగస్టు, 15, (ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వం కార్యాలయాల్లో జాతీయ జెండావిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, గ్రామ పంచాయితీ కార్యాలయాలు. యువజన సంఘాలు, అంగన్‌వాడి కేంద్రాల వద్ద జెండావిష్కరణ కార్యక్రమాలు నిర్వహించి దేశభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు జగదీశ్వర్, ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్, ఎస్ఐ విజయ్‌కుమార్, ఆయా శాఖల అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**నందిగామ మండలంలో**

**నందిగామ ఆగస్టు 15 ప్రభాతవార్త :** నందిగామ మండలంలో 79 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తహసిల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్వో రాజేశ్వర్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో సుమతి, పోలీస్ స్టేషన్ ముందు సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ లు జాతీయ పతాకాలను ఎగురవేశారు. ఈ వేడుకల్లో ఆర్ ఐ శ్రీనివాస్, కార్యదర్శులు మల్లికార్జున్ రెడ్డి, ముడావత్ రవీందర్ నాయక్, షాద్నగర్ ఏఎంసీ డైరెక్టర్లు సి నర్సింలు, సి మల్లేష్, పిఎసిఎస్ చైర్మన్ రాజగోపాల్, మాజీ సర్పంచులు జిల్లెల్ల వెంకట్ రెడ్డి , వంకాయల రామన్న, కొమ్ము కృష్ణ, జటావత్ రాజునాయక్, మాజీ ఎంపీటీసీ చంద్రపాల్ రెడ్డి, దేపల్లె కుమార్ గౌడ్ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, మాజీ ఉపసర్పంచ్ గబ్రుచౌహాన్, శ్రీకాంత్ గౌడ్ ,కొమ్ము వెంకటయ్య, ప్రభయ్య, హాకీం, ఎర్రగారి రమేష్, జాంప, కిషన్ నాయక్, లింబ్య, చందర్, పాత్లావాత్ శ్రీను, జటావత్ లక్ష్మణ్ నాయక్, మూడవత్ శ్రీను, జాన్ గారి రాములు, ఆయా శాఖల అధికారులు, యువజన సంఘాల సభ్యులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**షాబాద్ మండలంలో**

**షాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** షాబాద్ మండలంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. శుక్రవారం షాబాద్ మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, పోలీస్ స్టేషన్, తాసిల్దార్ కార్యాలయం, వ్యవసాయ శాఖ కార్యాలయం, పిఆర్ఆర్ స్టేడియంలో, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ కార్యాలయం, రాజకీయ పార్టీ కార్యాలయలు, ఆస్పత్రులు, యువజన సంఘాలు, అంగన్వాడీ కేంద్రాలు, తదితర కార్యాలయాలపై జాతీయ జెం డా రెపరెపలాడింది. మండలంలోని 41 గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు జెండాలను ఎగరావేశారు. ఈ జెండా కార్యక్రమంలో ఆయా గ్రామల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**తలకొండపల్లి మండలంలో...**

**తలకొండపల్లి ఆగస్టు15, ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ప్రజలు ప్రజాప్రతినిధులు అధికారులు యువతీ యువకులు, విద్యార్థిని విద్యార్థులు మహిళలు మాజీ ప్రజాప్రతినిధులు ఘనంగా నిర్వహించారు ప్రతి వీధి వాడలలో ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల దగ్గర మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. తాసిల్దార్ కార్యాలయం వద్ద. ఇంచార్జ్ తహసిల్దార్ సంతోష్. పిఎసిఎస్ కార్యాలయం వద్ద. చైర్మన్ గట్ల కేశవరెడ్డి ఎంపీడీవో కార్యాలయం వద్ద స్పెషల్ ఆఫీసర్ నాగరత్నం. బస్టాండ్ వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోకురి ప్రభాకర్ రెడ్డి. మహిళా సమాఖ్య వద్ద అధ్యక్షరాలు మల్లమ్మ. కస్తూర్బా పాఠశాల వద్ద. ప్రిన్సిపాల్ రేణుక. ప్రభుత్వ హాస్పిటల్ వద్ద డాక్టర్ స్నేహ. పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ శేఖర్.. వ్యవసాయ కార్యాలయం వద్ద. ఏవో రేణుక చక్రవర్తిని. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సెక్రటరీ సత్యం. హెచ్ పి గ్యాస్ కార్యాలయం వద్ద మాజీ సర్పంచ్ జ్యోతి య. లైబ్రరీ వద్ద రాజు ఎమ్మార్పీఎస్ కార్యాలయం వద్ద. కృష్ణ. ఎంఈఓ కార్యాలయం వద్ద.. జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ వద్ద.. సిహెచ్ ఝాన్సీ లక్ష్మి. ప్రైమరీ స్కూల్ వద్ద హెచ్ఎం అంజయ్య. జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా వివిధ గ్రామాల్లో గ్రామ పంచాయతీల వద్ద పంచాయతీ సెక్రటరీలు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నరసింహ. మోహన్ రెడ్డి. మార్కెట్ మార్కెట్ డైరెక్టర్ అజీమ్. నాయకులు రవీందర్ యాదవ్ నరసింహారెడ్డి రాజు నరేష్ నాయక్ ఆరిఫ్ జనార్దన్ రెడ్డి పుట్టపందు మల్లేష్ యాదవ్ మాజీ ఉపసర్పంచ్ అనిల్ శ్రీశైలం మాజీ ఎంపీటీసీ రాజు. పాండు యాదవ్ కటికలు సింగల్ విండో డైరెక్టర్ కటికల శేఖర్ దశరథం రవి పాషా నూక వెంకటయ్య శ్రీకాంత్ ఎమ్మార్పీఎస్ నాయకులు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు

**ఆమనగల్లు మండలంలో...**

**ఆమనగల్లు, ఆగస్టు15, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండలంలోని అన్ని గ్రామాలలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలను అన్ని వర్గాల ప్రజలు వైభవంగా జరుపుకున్నారు. వాడవాడలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు. అధికారులు, వివిధ సంస్థల అధినేతలు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలు, వర్తక వాణిజ్య సంస్థలు, రాజకీయపార్టీలు ఆయా కార్యాయాల వద్ద జాతీయ జెండాను ఎగురవేసి వందనం జాతీయ గీతాలాపనతో వందనం సమర్పించారు. వేడుకల్లో కోర్టు జడ్జీ కాటం స్వరూప, బార్ అసోషియేషన్ అధ్యక్షులు అండేకర్ యాదిలాల్, మార్కెట్ కమిటి చైర్మన్ యాట గీత నర్సింహ్మా, అధికారులు తహశీల్దార్ సిహెచ్ లలిత, ఏడిఏ శోభారాణి, ఏఓ శ్రీనివాస్‌గౌడ్, డాక్టర్ మైమూనబేగం, దొంతు శ్రీకాంత్, చంద్రశేఖర్, ఎంఈఓ పాండు, ఎస్సై వెంకటేష్, రవికుమార్, వేణు, గుజ్జరి శ్రీను, డిసిసిబి డైరెక్టర్, పిఏసిఎస్ చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్త, కమిషనర్ శంకర్‌నాయక్, ట్రాన్స్‌కో ఏడిఈ, ఏఈ, నాయకులు పత్యనాయక్, తెగ్గమళ్ళ జగన్, గుర్రం కేశవులు, వస్పుల మానయ్య, తల్లోజు ఆచారి, కండె హరిప్రసాద్, గోరటి నర్సింహ్మా, చెక్కాల లక్ష్మణ్, కండె భాస్కర్ పాల్గొన్నారు.

**మొయినాబాద్ మండలంలో...**

**మొయినాబాద్, అగస్టు, 15, ప్రభాతవార్త :** నాటి అమరుల త్యాగఫలమే నేటి మన స్వాతంత్ర దినోత్సవమని మొయినాబాద్ మండల తహసీల్దార్ గౌతమ్ కుమార్ అన్నారు, శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మండల కార్యాలయం ఎదుట ఎమ్మార్వో గౌతమ్ కుమార్ జాతీయ జెండాను ఆవీష్కరించి, జాతీయగీతాన్ని ఆలపించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంగ్లేయుల పాదాలకింద దేశాన్ని దేశప్రజలను నలుపుతుండగా బ్రిటిషర్లకు వెతిరేకంగా ఎన్నో పోరాటాలు, ప్రాణత్యాగాలు ఉన్నాయని, ఎన్నో కన్నీలగాదలు ఉన్నాయని, వారి త్యాగమే నేడు మనం జరుపుకుంటున్న స్వాతంత్ర దినోత్సవాలన్నారు, ప్రతి ఒక్కరు వారి త్యాగాన్ని గుర్తుంచుకోని, దేశం పట్ల, ప్రజల పట్ల, సమాజం పట్ల, భయం భక్తి,శ్రద్ద, సేవా భావంతో బాధ్యతగా మెలగాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నారు, ఈ కార్యాక్రమంలో నయాభ్‌తహసీల్దార్ వినోద్ కుమార్, ఆర్ఐ రాజేశ్వర్, రెవెన్యు అధికారులు, పోలీసులు, పలు రాజకీయ పార్టీ నాయకులు తధితరులు పాల్గోన్నారు,

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు

**షాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**



హైతాబాద్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి లో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదును అందజేస్తున్న కావలి చంద్రశేఖర్, తదితరులు.

విద్యార్థులు బాగా చదివి మంచి ఫలితాలు సాధించాలని కాంగ్రెస్ పార్టీ షాబాద్ మండల అధ్యక్షుడు, గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ అన్నారు. మండల పరిధిలోని హైతాబాద్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు స్వతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రోత్సాహకాలను అందజేశారు. పదవ తరగతి పరీక్షల్లో పాఠశాల టాపర్గా నిలిచిన విద్యార్థి వి. సమతకు రూ.10000, ఆర్. దీక్షిత కు రూ.5000 నగదును అందజేసి ప్రోత్సహించారు. తమ గ్రామ పాఠశాలలో విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి ప్రతి సంవత్సరం తాను ప్రోత్సాహకాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైతాబాద్ గ్రామ మాజీ సర్పంచ్ ఖజామియా పటేల్, నాయకులు అత్తిలి శ్రీనివాస్ రెడ్డి కావలి శ్రీరాములు ,పాషా, గౌస్, బురాన్, బడుగు మల్లేష్ యాదవ్, చాకలి మహేందర్ పులిగారి కృష్ణ, ప్రవీణ్, శేఖర్, యాదయ్య, కావలి గిర్మయ్య, హైదర్గూడం శ్రీనివాస్, సత్తయ్య, మహేందర్, ప్రశాంత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.పదిలో ప్రతిభ కనబరచాలి ఉమెన్ రైట్స్ ప్రొడక్షన్ కమిషన్ అధ్యక్షుడు జాకీ షరీఫ్ పదవ తరగతిలో మంచి ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించి విద్యార్థులు ఉన్నత స్థితికి ఎదగాలని వుమన్ రైట్స్ ప్రొడక్షన్ కమిషన్ అధ్యక్షుడు జాకీ షరీఫ్ అన్నారు. స్వతంత్ర దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని పోతుగల్ ఉన్నత పాఠశాలలో 10 లో మంచి ఫలితాలు సాధించిన వరుణ్ తేజ్ కు జాకీ షరీఫ్ రూ.5000 నగదును అందజేసి ప్రోత్సహించారు. విద్యలో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పామెన నర్సింలు, రవీందర్ నాయక్, కృష్ణయ్య, రాజు నాయక్, పాఠశాల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## పిఏసిఎస్ చైర్మన్ కేశవరెడ్డికి సన్మానం



పిఏసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**తలకొండపల్లి, ఆగస్టు15, ప్రభాతవార్త :**

తలకొండపల్లి పిఏసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డిని శుక్రవారం పిఏసిఎస్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. కేశవరెడ్డి గత మూడు టెర్ములుగా చైర్మన్ గా కొనసాగుతున్నారు. ఇటీవల ప్రభుత్వం అతని పదవి కలాని మళ్ళీ ఆరు నెలలు కు పొడిగించింది.గత 229 2005 నుండి 15082025 వరకు 20 సంవత్సరాలుగా కంటిన్యు గా జెండా ఆవిష్కరణ చేయడం జరుగుతుంది.దీంతో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ బాధ్యతలు నిర్వహిస్తున్న గట్ల కేశవరెడ్డి గారిని శాలువా తో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు శతాబ్ది టౌన్షిప్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కాసు శ్రీనివాసరెడ్డి,తాజా మాజీ సర్పంచ్ డిప్యూటీ సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి వార్డ్ మెంబర్లు కార్యకర్తలు నాయకులు ప్రజలు గ్రామస్థులు పాల్గొన్నారు.

## వైద్యరంగంలో ఉత్తమ సేవలకు గుర్తింపు



ప్రశంసపత్రం అందుకుంటున్న డాక్టర్ నాగరాజు, హెచ్ఈఓ తిరుపతిరెడ్డి

**ఆమనగల్లు, ఆగస్టు15, ప్రభాతవార్త:**

వైద్య రంగంలో విశేష సేవలందించిన ఆమనగల్లు ప్రభుత్వ హెల్త్ సెంటర్ వైద్యులు డాక్టర్ నాగరాజు, హెచ్ఈఓ తిరుపతిరెడ్డిలకు ప్రభుత్వ గుర్తింపు లభించింది. ఉద్యోగ నిర్వహణలో చూపిన నిబద్ధత ఆధారంగా ప్రభుత్వం పలు రంగాల ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తింపు ఇచ్చింది. ఈమేరకు ఆమనగల్లు ప్రభుత్వ హెల్త్ సెంటర్‌ను వీరిని ఎంపిక చేసింది. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సంధర్భంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిల చేతుల మీదుగా డాక్టర్ నాగరాజు, తిరుపతిరెడ్డిలు అవార్డుల సంధర్భంగా ప్రశంస పత్రం, జ్ఞాపికలను అందుకున్నారు. ఈసందర్భంగా వీరు మాట్లాడుతూ డిసిహెచ్ఎస్ డాక్టర్ చంద్రశేఖర్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావుల సహకారంకు కృతజ్ఞతలు తెలిపారు.

## మున్సిపల్ పారిశుధ్య సిబ్బందికి దుస్తులు పంపిణీ



తూంకుంట మున్సిపల్ సిబ్బందికి బట్టలను పంపిణీ చేసిన కమిషనర్ ఎంఎన్ఆర్ జ్యోతి, పాల్గొన్న మేనేజర్

**శామీర్‌పేట, ఆగస్టు 15, ప్రభాతవార్త**

తూంకుంట మున్సిపల్ పారిశుధ్య సిబ్బందికి కమిషనర్ ఎంఎన్ఆర్ జ్యోతి నూతన బట్టలను పంపిణీ చేశారు. శుక్రవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య సిబ్బందికి నూతన బట్టలు అందజేశారు. దీనికి ముందుగా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కార్యాలయంపై జాతీయ పతాకాన్ని కమిషనర్ జ్యోతి ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100రోజుల కార్యక్రమంలో భాగంగా విధులు నిర్వహించిన మున్సిపల్ పారిశుధ్య సిబ్బందికి బట్టలతో పాటు విధి నిర్వాహణకు సంబంధించి నెలవారీగ అందించే నూనె, సబ్బులు ఆమె అందజేశారు. అదే విధంగా విద్యార్థులకు ప్రశంసపత్రాలను అందజేయటం జరిగిందన్నారు. ఇక తూంకుంట మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న ఆఫీస్ అటెండర్ ఎం.కృష్ణకు, కంప్యూటర్ ఆపరేటర్ కె.తేజకు విధి నిర్వాహణలో ఉత్తమ అవార్డులను ఆ సిబ్బందికి జిల్లా కలెక్టర్ మనుచౌదరి అందజేసినట్లు మున్సిపల్ కమిషనర్ జ్యోతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పలువురు అధికారులు, సిబ్బంది, వార్డు ఆఫీసర్లు, బిల్‌కలెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, జవాన్లు, సిబ్బంది, పట్టణ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## ఆహ్లాదకరంగా న్యాయవాదుల క్రీడలు



ఆమనగల్లులో న్యాయవాదుల క్రీడల పోటీలను ప్రారంభిస్తున్న జడ్జీ కాటం స్వరూప

**ఆమనగల్లు, ఆగస్టు15, ప్రభాతవార్త:** 79వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని ఆమనగల్లు బార్ అసోషియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులకు క్రీడా పోటీలు నిర్వహించింది. బార్ అసోషియేషన్ అధ్యక్షుడు అండేకర్ యాదిలాల్ అధ్యక్షతన జరిగిన పోటీలను ఆమనగల్లు ప్రాథమిక కోర్టు న్యాయమూర్తి కాటం స్వరూప ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఇండోర్ గేమ్‌లతోపాటు అవుటర్ గేమ్‌లను నిర్వహించారు. న్యాయవాదుల నుండి మంచి స్పందన రావడంతో పోటీలు ఆసక్తికరంగా జరిగాయి.స్వాతంత్ర్య వేడుకలు జరుపుకున్న న్యాయవాదులు పట్టణ సమీపంలో క్రికెట్ ఆట ఆడి ఆకట్టుకున్నారు. గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. కార్యక్రమంలో బార్ అసోషియేషన్ మాజీ అధ్యక్షుడు మల్లెపల్లి జగన్, దుద్దు ఆంజనేయులు, రామకృష్ణ, మల్లేశ్, శేఖర్, లక్ష్మణశర్మ, గణేశ్‌గౌడ్, సంతోష్, సర్దార్‌నాయక్, బిక్యనాయక్, శ్రీనివాస్, రమేశ్, హేశ్, శ్రీశైలం, నరేందర్, మురళీధర్ పాల్గొన్నారు.

## మాదిగ వ్యాపారవేత్తకు అరుదైన గౌరవం

**తలకొండపల్లి ఆగస్టు15,ప్రభాతవార్త :** ప్రధాని చేతుల మీదుగా అవార్డు అందుకోనున్న మిక్కీ ఫౌండర్... మిక్కీ మాదిగ ఇండస్ట్రియల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ ఫౌండర్ మహేష్ గోగర్ల కు అరుదైన గౌరవం దక్కింది. 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎర్రకోట నుండి మనషు..ప్రైవేట్ లిమిటెడ్ అధినేత మహేష్ గోకర్ల కు ఆహ్వానం అందింది. శుక్రవారం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా ఆయన అవార్డు అందుకున్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుండి యువ పారిశ్రామికవేత్త గోగర్ల మహేష్ కు అవార్డు దక్కడం అభినందనీయమని తెలుగు రాష్ట్రాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మిక్కీ రాష్ట్ర అధ్యక్షులు తక్కల్ల విప్లవ చంద్ర గాంధీ, ప్రధాన కార్యదర్శి బుదుమ ఉమాపతి, మిక్కీ రంగారెడ్డి జిల్లా ఇంచార్జి దరువుల శంకర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నూతనంగా వ్యాపారవేత్తలుగా రాణిస్తున్న 100 కంపెనీలను ఉత్తమ ఏంటర్ ఫెన్యూర్ అవార్డుకు కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిందని వారు అన్నారు. 100 స్టార్ట్ అఫ్ కంపెనీలో తెలుగు రాష్ట్రాల నుంచి ..మన షు స్టార్ట్ అఫ్ కంపెనీ ఎంపిక కావడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో మిక్కీ మాదిగ ఇండస్ట్రియల్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ మాదిగ సామాజిక వర్గం వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తుందని వారన్నారు. అనతి కాలంలోనే నూతన వ్యాపారవేత్తగా ఎదిగిన మనసు అధినేత మహేష్ గోగర్లను 6ఆదర్శంగా తీసుకొని యువత పారిశ్రామిక రంగంలో రాణించాలని మిక్కి రాష్ట్ర అధ్యక్షులుగి. విప్లవ్ గాంధీ,ప్రధాన కార్యదర్శి ఉమాపతి ఆకాంక్షించారు.



కలెక్టర్ ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ సునీల్‌కు ప్రశంస పత్రం అందజేస్తున్న వేం నరేందర్ రెడ్డి

